# నేడు ఉమ్మడి జిల్లాలో కేటీఆర్ పర్యటన

- వలిగొండ, యాదగిరిగుట్ట, మిర్యాలగూడలో రోడ్‌షోలు
- పెద్ద ఎత్తున తరలిరానున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. వలిగొండ, యాదగిరిగుట్ట, మిర్యాలగూడలో జరిగే రోడ్‌షోలో పాల్గొనున్నారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లలో ప్రసంగించనున్నారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి.

### ఉదయం 11గంటలకు వలిగొండకు..

ఉమ్మడి జిల్లా టూర్‌లో భాగంగా ఉదయం 11గంటలకు వలిగొండలో జరిగే రోడ్‌షోలో పాల్గొనడానికి ఆకాశమార్గాన హెలికాప్టర్‌లో చేరుకుంటారు. ఇప్పటికే వలిగొండ పరిధిలోని లోతుకుంటలో హెలిప్యాడ్ సిద్ధం చేశారు. స్థానిక నేతలు, పోలీసులు హెలిప్యాడ్‌ను పరిశీలించారు. కేటీఆర్ లోతుకుంట నుంచి ప్రచారం రథంపై రోడ్‌షోకు వెళ్తారు. మండలం కేంద్రంలో కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికేందుకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం కేటీఆర్ ప్రసంగిస్తారు. అక్కడి నుంచి తిరిగి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు బయల్దేరుతారు. వలిగొండలో ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### మధ్యాహ్నం యాదగిరిగుట్టలో..

వలిగొండ అనంతరం కేటీఆర్ యాదగిరిగుట్టకు చేరుకుంటారు. కేటీఆర్ టూర్‌కు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. గుట్టలో సైతం హెలిప్యాడ్ సిద్ధం చేశారు. కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికేందుకు పట్టణంలో 10 వేల బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం పాత గుట్ట చౌరస్తాలో కేటీఆర్ ప్రసంగిస్తారు. గుట్టలో కేటీఆర్ టూర్‌ను జయప్రదం చేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కోరారు.

యాదగిరిగుట్ట రోడ్‌షోకు 30 వేలు, వలిగొండ రోడ్‌షోకు 20 వేల మంది తరలిరానున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే రెండు పట్టణాలు గులాబీమయంగా మారాయి.

### మిర్యాలగూడలో..

మిర్యాలగూడ : మిర్యాలగూడలో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు మంత్రి కేటీఆర్ రోడ్‌షో నిర్వహించనున్నారు. రోడ్‌షోను పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి సాగర్ రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ వరకు నిర్వహించనున్నారు. రాజీవ్‌చౌక్ వద్ద కేటీఆర్ ప్రసంగించనున్నారు. మిర్యాలగూడ పట్టణం, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల నుంచి వేలాదిగా బీఆర్‌ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు.

# మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి


నల్లగొండ సిటీ : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి

- బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- యువత పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరిక

నల్లగొండ, నవంబర్ 19 : నల్లగొండలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు యువత సహకరించాలని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డు నుంచి క్యాంపు కార్యాలయంలో, 1వ వార్డు నుంచి సీఎం సభా ప్రాంగణంలో పెద్ద ఎత్తున యువకులు ఆలకుంట్ల మోహన్‌బాబు, ఆలకుంట్ల నాగరత్నంరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే కంచర్ల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తుందని, నల్లగొండ పునర్నిర్మాణం కోసం ప్రజలంతా ఆలోచించి అభివృద్ధి కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. నల్లగొండ పట్టణంలో జరుగుతున్న రూ.1,400 కోట్ల అభివృద్ధి పనుల్లో కొన్నింటిని ప్రారంభించుకోగా, మరో రూ.700 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. వాటిని పూర్తిచేయడంతోపాటు మరిన్ని నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేసేందుకు కారు గుర్తుకు ఓటేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో మట్టిపల్లి సాయి, వంశీ, దాసరి సాయి, శివ, రాజు, శివాజీ, పల్లి, హరీశ్, కార్తీక్, శివకుమార్, సాయి ఉన్నారు.

### అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

నల్లగొండ సిటీ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి మద్దతుగానే వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కనగల్ మండలం బాబాసాయిగూడెనికి చెందిన 180 మంది కనగల్ వైస్ ఎంపీపీ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారిరి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, హనుమంతరెడ్డితోపాటు 180 మంది ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి


శాలిగౌరారం : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కిశోర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కిషన్‌రెడ్డి

- ఆ పార్టీ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిక

శాలిగౌరారం, నవంబర్ 19 : రాష్ట్రం, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని ఊట్కూరు, ఆకారం, అంబారిపేటకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నుంచి సుమారు 200 మంది ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మాట్లాడుతూ.. పట్టణాలు, పల్లెల సమగ్రాభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, రాజు, బీరం నర్సిరెడ్డి, మాగి రవి పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఓడగొట్టేందుకు ప్రజలు కసితో ఉన్నారు


నకిరేకల్ : గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన ఎంపీ బడుగుల, చెరుకు సుధాకర్

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

నకిరేకల్, నవంబర్ 19 : కేతేపల్లి మండల రోడ్‌షోలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలను తొక్కుకుంటూ వెళ్తామని అన్న మాటలను ప్రజలు మరువడం లేదని, నల్లగొండలో, మునుగోడులో కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఓడగొట్టేందుకు ప్రజలు కసితో ఉన్నారని బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం మండలాపురం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఆదివారం నకిరేకల్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎంపీ బడుగుల సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్‌లో వేముల వీరేశం అరాచకాలు, ఆగడాలకు తోడు కోమటిరెడ్డి బ్రదర్స్ బెదిరింపులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ అరాచకవాదాన్ని, రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని కాదని పేర్కొన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పార్టీలో చేరినవారిలో పొడిచేటి వీరమల్లు, తీగల వెంకటయ్య, తీగల అరుణ్‌కుమార్, సలివోజు పుండరీకాచారి, పొడిశెట్టి ముత్తయ్య, మాదాసు నాగయ్య, మర్రి నితిన్, తీగల నాగయ్య, యాతాకుల ప్రవీణ్, కందికంటి శరత్, జిల్లా హేమంత్, జిల్లా చంటి ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, సందినేని వెంకటేశ్వర్‌రావు, మండలాధ్యక్షుడు నవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి కేశవరాజు, పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మండలాపురం సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మా శంభయ్య, ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీవెంకన్న, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని చందుపట్లకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ నీటి సంఘం చైర్మన్ కొల్లు నర్సయ్య, టీడీపీ జిల్లా నాయకుడు జిల్లా వెంకన్న ఆదివారం నకిరేకల్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు వనం చందర్‌రావు, నాయకులు గోనె నరసింహారావు, జిల్లా జానయ్య, మాచర్ల సుదర్శన్, చింతమల్ల శ్రీను, జిల్లా సంపత్ పాల్గొన్నారు.

### కార్యకర్తలకు అండగా ఉంటా..

నార్కట్‌పల్లి : బీఆర్‌ఎస్‌లో చేరినవారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని గోపలాయపల్లితోపాటు వివిధ గ్రామాలకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు 200 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ భద్రాచలం, ముత్యాలు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం ఖాయం

- ఆ పార్టీ దేవరకొండ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- ఉస్మాన్‌కుంటకు చెందిన పలు కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక


చందంపేట : గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, నవంబర్ 19 : వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ దేవరకొండ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చందంపేట మండలం ఉస్మాన్‌కుంటకు చెందిన 300 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీ అందించాలని కోరారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, రమేశ్‌నాయక్, కిషన్‌నాయక్, మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, గోవింద్‌యాదవ్, శంకర్‌నాయక్, మల్లారెడ్డి, వెంకటయ్య, నెహ్రూనాయక్, లక్ష్మానాయక్, నారాయణ, శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

నేరేడుగొమ్ము(చందంపేట) : బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో నేరేడుగొమ్ము కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు మెరుగు పెద్దయ్య ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు.

# మాల సంఘాల జేఏసీ మద్దతు బీఆర్‌ఎస్‌కే..

- బీఆర్‌ఎస్ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించండి
- విలేకరుల సమావేశంలో మాల జేఏసీ నేతలు రాంచందర్, రవి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాల జేఏసీ నాయకుడు రాంచందర్

నల్లగొండ, నవంబర్ 19: ఈ సారి ఎన్నికల్లో మాలల మద్దతు బీఆర్‌ఎస్‌కే ఇస్తున్నట్లు మాల సంఘాల జేఏసీ నేతలు తెలిపారు. నల్లగొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాలల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చెరు కు రాంచందర్, వర్కింగ్ చైర్మన్ తాళ్లపల్లి రవి మాట్లాడుతూ నల్లగొండలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డికి మాలలు ఓటు వేసి గెలిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లోనూ ప్రతి ఇంటికీ అందనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్‌లో ప్రాధాన్యంతో పాటు హైదరాబాద్, జిల్లా కేంద్రాల్లో మాలలకు ప్రత్యేక భవనాలు కూడా నిర్మిస్తామని బీఆర్‌ఎస్ హామీ ఇచ్చినందున ఆ పార్టీ అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని మాలలకు సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా ప్రకారం టికెట్లు, నామినేటెడ్ పదవుల్లో పోస్టులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాలల ద్రోహి అని అలాంటి వ్యక్తిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ స్కాములకు కేరాఫ్ అయితే బీఆర్‌ఎస్ అభివృద్ధికి కేరాఫ్ అన్నారు. సమావేశంలో మాలల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ నల్లాల కనరాజు, గుడిపల్లి వినోద్ కుమార్, మంత్రి నర్సింహ, మేక వెంకన్న, సత్యనారాయణ, అనిల్ పాల్గొన్నారు.